ఆటోను ఢీకొన్న లారీ: ఇద్దరు మృతి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 160 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- శనివారం 07 జూన్ 2025

# బిఆర్ఎస్ కాదు..
# అది డిఆర్ఎస్



- అదో దెయ్యాల రాజ్యసమితి
- కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- ఫామ్ హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత
- మూసీ ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటారు
- తిరుమలలాగా యాదగిరి గుట్ట అభివృద్ధి
- యాదగిరి గుట్టలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం
- యాదగిరిగుట్ట పర్యటనలో సిఎం రేవంత్ విమర్శలు

**భువనగిరి,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను



తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. మిగతావి 2లో

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా
# బయట పెట్టాలి

- తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదు
- కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే
- కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
- కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే
- జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి



**హైదరాబాద్,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ– గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు మిగతావి 2లో

# రూ.25వేల కోట్ల అవినీతి
# ఆరోపణల కేసు

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిగతావి 2లో

## చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి
# ప్రతిబింబం

- కశ్మీర్‌లో అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరు
- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాం
- పర్యాటకాన్ని దెబ్బతీసి..పేదల పొట్టకొట్టాలని పాక్ పన్నాగం
- రైలు వంతెన ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ వెల్లడి
- బ్రిటిషర్లు కూడా చేయలేని పనిని మోడీ చేసి చూపారన్న ఒమర్



**శ్రీనగర్, 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** చినాబ్ వంతెన ప్రారం భోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని.. ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన చినాబ్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణ పాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి మిగతావి 2లో



## బనకచర్లతో తెలంగాణకు
# అన్యాయం

- ఆమోదయోగ్యం కాదంటూకేంద్రానికి లేఖలు
- తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్,6(పిసిడబ్ల్యూ న్యూస్):** బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవివాదాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని మరోమారు స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్‌పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు.ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని.. వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. మిగతావి 2లో

## కాళేశ్వరంపై ఈటెల
# డొంకతిరుగుడు

- అవినీతి జరగలేదన్నట్లుగా వ్యాఖ్యలు
- కెసిఆర్‌తో కుమ్మక్కయినట్లు స్పష్టం
- మండిపడ్డ పిసిసి చీఫ్ హేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లుగా, అంతా కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని ఈటెల రాజేందర్ బుకాయిస్తున్నారని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రాజెక్టు నిధులతో తనకు సంబంధమే లేదని అనడం హాస్యాస్పదమని వ్యాఖ్యలు చేశారు. దేశమంతా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కోడై కూసిందన్నారు.కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం బీజేపీ ఎంపీ ఈటెల చేసిన వ్యాఖ్యలపై మిగతావి 2లో

## నాలాల ఆక్రమణపై స్పెషల్ డ్రైవ్: హైడ్రా



## బనకచర్లపై బిఆర్ఎస్ తరపున
# సుప్రీంలో కేసు వేస్తాం

- అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు
- ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా
- కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది
- ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**సిద్ధిపేట,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్ రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడి యాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు– బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తా రు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరి చిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని...

దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై మిగతావి 2లో

## రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

## బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. ఎంత వర-కై-నా పోరాడుతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.. వెనక్కి తగ్గేదేలే. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలి. కృష్ణాలో అన్యాయం జరుగుతుంటే పదేళ్లు భారాస సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీ-ఎంసీలు ఏపీకి వెళితే భారాస హయాంలో 1,254 టీ-ఎంసీలు తరలించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు- కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీ-ఎంసీలు, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని సంతకం చేసింది భారాస ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు భారాస నేతలు నాటకాలు ఆడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.

## నాలాల ఆక్రమణపై స్పెషల్ డ్రైవ్: హైడ్రా



**హైదరాబాద్,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలోని నాలాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఆక్రమణలను కూల్చివేత లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. నాలాలను ఆక్రమించిన వారిని వదలబోమన్నారు. వచ్చే 4 నెలల పాటు ఈ అంశంపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. వరదనీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేయనున్నట్లు- తెలిపారు. నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని.. పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రసూల్‌పురా నాలాపై అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని రంగనాథ్ తెలిపారు.

## ఆటోను ఢీకొన్న లారీ: ఇద్దరు మృతి




**సంగారెడ్డి,6(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఓ లారీ అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం సదాశివపేటలో ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారిని సాయికిరణ్, అభిషేక్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇథనాల్ కంపెనీ అనుమతులు బిఆర్ఎస్ పుణ్యమే: సంపత్

**హైదరాబాద్,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు శవరాజకీయాలు చేస్తున్నారని ఎఐసిసి సంపత్ కుమార్ తెలిపారు. బిఆర్ఎస్ రాజకీయ కుట్రలో భాగంగానే ధన్వాడ ఘటన జరిగిందని, రైతులపై బిఆర్ఎస్ కార్యకర్తలు దాడులు చేశారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీకి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇచ్చాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎలాంటి అనుమతి ఇవ్వలేదని సంపత్ కుమార్ తెలియజేశారు. రైతుల భూములను ప్రభుత్వం లాక్కోలేదని స్పష్టం చేశారు. ప్రజల జీవితాలతో హరీష్‌రావు రాజకీయం చేయొద్దని సూచించారు. జోగులాం బ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల పరిధిలో పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించతలపెట్టిన ఇథనాల్ ఫ్యా క్టరీ నిర్మాణంపై 12 గ్రామాల ప్రజలు దాడి చేసిన విషయం తెలిసిందే.

# బిఆర్ఎస్ కాదు.. అది డిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించుకోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు- అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్-ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ- ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె-క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు-విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాళేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.

# చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి ప్రతిబింబం

(మొదటి పేజీ తరువాయి)

తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటుంద న్నారు.. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయా లని, దేశంలో అల్లర్లు సృష్టించాలనిపహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరని మోదీ పునరుద్ఘాటించారు. ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చిందని ప్రధాని మోదీ తెలిపారు.శతాబ్దాల కలను నెరవేరుస్తూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చీనాబ్ రైల్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కట్‌డా నుంచి కాశ్మీర్‌కు వెళ్లే వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా వంతెన అందుబాటులోకి వచ్చింది. బ్రిటిషర్ల కాలం నాటి ప్రణాళిక ఇన్నేళ్లకు కార్యరూపం దాల్చిందంటూ ప్రధాని మోదీపై కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు. బ్రిటిషర్లు చేయలేని పని మోదీ చేశారని ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో ఒమర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ -ట్రైన్ సర్వీస్ కోసం ఎందరో కలలు కన్నారని, బ్రిటిషర్లు ఆ పని చేయలేకపోయినప్పటికీ ప్రధాని దానిని పూర్తి చేశారన్నారు. ఇప్పుడు కాశ్మీర్ లోయకు యావద్దేశంతో అనుసంధానం జరిగిందని అన్నారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింగ్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన చినాబ్ వంతెన మోడ్రన్ ఇంజనీరింగ్ అద్భుతంగా నిలిచింది. 1,315 మీటర్ల పొడవు, 359 మీటర్ల ఎత్తుతో నిర్మించిన ఈ వంతెన ప్రపంచంలో ఎత్తైన ఐఫిల్ టవర్ టవర్ కంటే 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. 2002లో అటర్ బిహారీ వాజ్‌పేయి హయాంలో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. 23 ఏళ్ల తర్వాత ప్రధానమంత్రి మోదీ దీనిని సాకారం చేశారు. చీనాబ్ బ్రిడ్జి వంతెన ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రాధాన్యత ఉందని ఒమర్ అబ్దుల్లా పేర్కొంటూ, ఇందుకు గత నాయకులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. త్వరలోనే జమ్మూకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి పేరును ఈ సందర్భంగా గుర్తుచేసుకోకుంటే తాను తప్పుచేసిన వాడినవుతానని సీఎం అన్నారు. తాను 8వ తరగతిలో ఉన్నప్పుడు ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని ఒమర్ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు తన వయస్సు 55 ఏళ్లని, ఇప్పటికి ప్రాజెక్టు పూర్తయిందని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులు జాతీయ ప్రాధాన్యత కలిగినవిగా వాజ్‌పేయి హోదా ఇవ్వడం, అలాగే బడ్జెట్‌ను పెంచడం వల్లే నేడు ఇది సాకారమైందని అన్నారు.జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ స్టేషన్ నుంచి బనిహాల్ టన్నెల్, కాత్రా స్టేషన్, ఇప్పుడు చీనాబ్ బ్రిడ్జ్.. ఇలా ప్రతి కీలక ప్రాజెక్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాలుపంచుకునే అవకాశం కలగడం తన అదృష్టమని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈ వంతెన లాగానే పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు శరవేగంగా నిర్మాణమవు తున్నాయని చెప్పారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జి అంటే కేవలం స్టీలు, కాంక్రీట్‌తో నిర్మితమైనదే కాదని, తరతరాల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని తెలిపారు. జమ్మూకశ్మీర్ ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటు-ందని చెప్పారు. వికసిత్ జమ్మూకాశ్మీర్ లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పనిచేస్తామని, జమ్మూకాశ్మీర్ ప్రజల తరపున ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.

# కాళేశ్వరంపై ఈటెల డొంకతిరుగుడు

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ గౌడ్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి విచారణ అనంతరం ఈటెల వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించా యన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబా నికి ఏటీఎంలా మారిందని... వేల కోట్ల అవినీతి జరిగిందంటూ గతంలో అనేక సార్లు ప్రధాని సహా పలువురు ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. కానీ ఈటెల అందుకు భిన్నంగా ఈరోజు కమిషన్ ఎదుట ఇచ్చిన వివరణను చూస్తే కేసీఆర్‌తో కుమ్మక్కయినట్లు- స్పష్టమైంద న్నారు. కాళేశ్వరంలో ఈటెలకు కూడా వాటాలు ముట్టినందునే కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లా డారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీ తిపై పల్లెత్తు మాట కూడా విచారణ కమిషన్ ఎదుట ఎందుకు చెప్పలేదని ఈ-టె-లను ప్రశ్నించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచినట్లు- ఈటెల చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఈ-టె-ల ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు-ందని అన్నారు. కేసీఆర్‌ను కాపాడేందుకు పూర్తిగా వకాల్తా పుచ్చుకుని వివరణ ఇచ్చినట్లు- ఎంపీ మాటల ద్వారా కన్పిస్తోందన్నారు. పక్కా ప్రీ ఎ÷-లాన్ ప్రకారం కేసీఆర్, హరీష్ రావు, ఈ-టె-ల కూడబలుక్కుని ఒక్కటే సమాధానాలు చెప్పాలని, అవినీతి జరగలేదని బుకాయించేందుకు సిద్ధమై వచ్చి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ-టె-ల వ్యాఖ్యలు చూస్తుంటే హరీష్ రావుతో ఆయన రహస్యంగా భేటీ- అయ్యారని తాను చెప్పిన మాటలు నిజమని తేలిందన్నారు. టెక్నికల్ కమిటీ- ఇచ్చిన నివేదిక ఆధారంగానే ప్రాజెక్టు కట్టారని చెబుతున్నారన్నారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని మొత్తుకున్న బీజేపీ నాయకులు ఇప్పుడ ఏ ముఖం పెట్టు-కుని మాట్లాడతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో బీజేపీకి ఉన్న లోపాయికారి ఒప్పందం మేరకే కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటెలతో వివరణ ఇప్పించారా అని నిలదీశారు. దీనిపై బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. లేదంటే ప్రధాని సహా బీజేపీ పెద్దలకు కూడా వాటాలు ముట్టినట్లే అని.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలంతా భావించాల్సి వస్తుందన్నారు. 'కాళేశ్వరం విషయంలో బీజేపీ తన పంథా మార్చుకుందా? ఈ-టె-ల ఇచ్చిన వివరణ ఆయన సొంతమా? లేక బీజేపీ విధానమా? కాళేశ్వరంలో అవినీతి జరిగిందని బీజేపీ చెబుతుంటే... అసలు అవినీతే జరగలేదని మాట్లాడుతున్న ఈ-టె-లపై చర్యలు తీసుకునే దమ్ముందా? కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించేందుకు సిద్ధమా?' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

# 12న పాఠశాలల ప్రారంభం

**• ఆ లోపే పుస్తకాల పంపిణీ**

**హైదరాబాద్,6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఆ లోపే అన్ని పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 1.40 కోట్ల పుస్తకాలు అవసరం కాగా, ఇప్పటివరకు 1.34 కోట్ల పుస్తకాలు పాఠశాలలకు చేరినట్లు- అధికారులు తెలిపారు. మిగిలిన పుస్తకాలు కూడా త్వరలోనే పాఠశాలలకు చేరేలా చర్యలు తీసుకున్నట్లు-పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాల సాధ్యమైనంత వేగంగా వాటిని పాఠశాలలకు తరలించాలని కార్యాచరణ రూపొందించారు. పాఠశాల విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు కొత్త పాఠ్యపుస్తకాలను తీసుకెళ్తున్నారు. పుస్తకాలు పాఠశాలలకు చేరిన తర్వాత స్కూల్లో తరగతుల వారీగా వేర్వేరు గదుల్లో ఉంచుతున్నారు. వర్షాల నేపథ్యంలో పుస్తకాలు తడవకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నారు.

# బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ-ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం.కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగింది...
- రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని విధంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 90 శాతం ఇండ్ల నిర్మాణాలు
- అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం

**హనుమకొండ, జూన్ 6 (పిసిడబ్ల్యు న్యూస్):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని, పేదవాడి సొంత ఇంటి కలనుసాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిది అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రం లోని గాయత్రి ఫంక్షన్ హాల్ నందు పర్వతగిరి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, ఎంపీ కడియం కావ్య జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారితో కలిసి 249 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు రూ. 12 కోట్ల 45 లక్షల రూపాయలు విలువ గల మంజూరు పత్రాలను అందజేశారు.%అ%తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి మహిళల కోలాటాల నడుమ తమ అభిమాన నాయకుడినీ ఘన స్వాగతం పలికారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గంలో 90శాతం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, ఎక్కడా అవినీతి లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పదవులు, పథకాలు అమ్ముకున్నారని, కానీ ఇప్పుడు అలా కాదని అన్నారు. ఎదుటి వారు తప్పుచేశారని మనం చేయవద్దని, మనం నిజాయితీగా పని చేద్దామని, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికీమనకు తోచిన సహాయం చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాలలో అందరినీ సమన్వయం చేసుకొని సమిష్టి నిర్ణయంతో లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. వచ్చే మూడు ఏళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని హామీ ఇచ్చారు. ఎక్కడా, ఎవరికీ నయా పైసా ఇవ్వొద్దని సూచించారు. గత 10 బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ



ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారని విమర్శించారు. మా నాయకుడు రేవంత్ రెడ్డిని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు.. అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారని, మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపిడివ, హౌసింగ్ పీడీ, ఏఈ, డిఈ అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## బీరప్ప గుడి భూమి పూజ, రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, జూన్ 6 (పిసిడబ్ల్యు న్యూస్):** ధర్మసాగర్ మండల కేంద్రంలో బీరప్ప దేవాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచరణల మధ్య దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చెసి నిర్మాణ పనులను ప్రారంభి ంచారు. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి చల్లని దీవెనలు గ్రామస్తులందరిపై ఉండాలని ప్రార్థించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చి గొప్ప చట్టం భూ భారతి

- భూ భారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యలకు పరిష్కారన్న ఎమ్మెల్యే నాగరాజు

**హనుమకొండ, జూన్ 6 (పిసిడబ్ల్యు న్యూస్):** రైతులకు భూ భారత్ చట్టం ఒక వరం లాంటిదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారంభూ భారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతీ సదస్సు కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో హన్మకొండ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. భూ భారతి రెవెన్యు సదస్సులో ఎమ్మెల్యే నాగరాజు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని



తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డీఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ



ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు సభ ముఖంగా తెలిపారు. అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్ స్వామి, రెవిన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.

## సిఐగా పదోన్నతి పొందిన సంతోష్ రావు



**మహబూబాబాద్ జిల్లా, జూన్ 06(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ఎస్ఐ బియ్యాని సంతోష్ రావు సిఐ గా పదోన్నతి పొందారు. 2012 బ్యాచ్‌కి చెందిన ఎస్ఐ సంతోష్ రావు ఉమ్మడికరీంనగర్ జిల్లా కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో మొదటి పోస్టింగ్ చేశారు. మహబూబాబాద్ జిల్లాలో మహబూ బాబాద్ టౌన్, నర్సింహులపేట, సీరోల్, డోర్నకల్‌లో ఎస్ఐగా విధులు నిర్వహి ంచారు. సిఐగా పదోన్నతి పొందిన సంతోష్ రావు ను మహబూ బాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

## ముచ్చర్ల గ్రామ బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

- గ్రామం పాడి పంటలతో, ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ దేవతను కోరిన కొండేటి శ్రీధర్

**హనుమకొండ, జూన్ 6 (పిసిడబ్ల్యు న్యూస్):** ముచ్చెర్ల గ్రామంలో బొడ్రాయి దేవత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ కూడా చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ముఖ్య అధితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ.. ముచ్చర్ల గ్రామం అంత కూడా పాడి పంటలతో కలకలలాడలని, గ్రామస్థులు అందరు ఆయురారోగ్యాలతో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని గ్రామ దేవతని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో 55వ, డివిజన్ కార్పొరేటర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, 1వ, డివిజన్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబెర్ డా. చిర్ర రాజు గౌడ్, బొడ్రాయి గ్రామ కమిటి సభ్యులు మరియు గ్రామ పెద్దలు పెద్ది మహేందర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, చల్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఆకుల వినయ్, సూర ప్రతాప్ యాదవ్, మాడూరి మనోహర్ గౌడ్, దామెర శ్యామ్, బండ సాయి రెడ్డి, దామెర సారయ్య, పులిగారి రాజేష్, సూర ప్రమోద్, సిరికొండ బిక్షపతి, మూర్తి అయ్యగారు, కంచన కుంట్ల శ్రీనివాస్ రెడ్డి, నాగబెల్లి సదానందం, నర్సయ్య, చిర్ర శేషశేలం గౌడ్, వడ్లకొండ రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

**హనుమకొండ, జూన్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** రెండు వేర్వేరు సంఘటనల్లో అమాయక వ్యవసాయ దారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న రెండు ముఠాలకు చెందిన ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్, పరకాల, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఈ రెండు ముఠాల నుండి పోలీసులు సుమారు రూ. 63లక్షల 62వేల విలువ గల నకిలీ, కాలం తీరిన పురుగు మందులు, 166 కిలోల నకిలీ విత్తనాలు, 8వందల లీటర్ల గడ్డి మందుతో పాటు, నకిలీ పురుగు మందుల తయారీకి అవసమయిన సామగ్రితో పాటు ఏడు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1) జయదీప్ గౌతమ్, వయసు 33, మేడ్చల్ మల్కాజిగిరి,2) ముద్దంగుల ఆదిత్య ,వయసు 32, మోహిదీపట్నం హైదరాబాద్, 3) మాచబోయిన తిరుపతి, వయసు 35, నాగారం గ్రామం పరకాల మండలం. 4) అన్నం కుమారస్వామి ఇవయసు 42, పాపయ్యపల్లి చేల్పూర్ గ్రామం ములుగు ఘన్‌పూర్ మండలం. 5.బెరి రెడ్డి మర్రి రెడ్డి, వయస్సు 42, ఎల్కతుర్తి హవేలీ,గీసుగొండ మండలం,వరంగల్ జిల్లా, 6.తుమ్మ గుండ్ల సందీప్ రెడ్డి, వయస్సు 37, సంగారెడ్డి జిల్లా, 7.తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్, వయస్సు 36, సంగారెడ్డి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్



సింగ్ వివరాలు వెల్లడిస్తూ..పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు పరకాల పోలీసులు,వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి ప్రధాన నిందితుడు నాగారం చెందిన మాబొయిన తిరుపతి ఇంటిపై పోలీసులు దాడి చేసి నకిలీ, కాలం తీరిన పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారంతో పోలీసులు హైదరాబాద్‌లో మోహిదీపట్నం ప్రాంతంలో నకిలీ పురుగు మందులు తయారు చేస్తున్న గొదాంపై దాడి చేసి పోలీసులు సుమారు రూ. 57లక్షల 44వేల రూపాయల నకిలీ,కాలం తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకోవడంతో పాటు జయదీప్ గౌతం, ఆదిత్య,కుమార స్వామిలను పోలీసులు అరెస్టు చేసారు. మరో సంఘటనలో పోలీసులకు అందిన సమాచారంతో గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్కతుర్తి హవేలీ ప్రాంతంలో బెరి రెడ్డి మర్రి రెడ్డి ఇంటిపై దాడి చేసి ఒక కిలో నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం సంగారెడ్డి జిల్లా చింతల చేరువు గ్రామానికి చెందిన తుమ్మగుండ్ల సందీప్ రెడ్డి, తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్ ఇండ్ల సుమారు 6లక్షల 18వేల రూపాయల విలువ గల 166 కిలోల నకిలీ విత్తనాలతో పాటు 8వందల లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, పరకాల, మామూనూర్ ఏసిపి వెంకటేష్ లు సతీష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు బాబులాల్,సార్లరాజు, రంజిత్, పరకాల ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు, టాస్క్‌ఫోర్స్,పరకాల పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.





## దివ్యాంగులు, వయోవృద్ధులకు ప్రత్యేక ప్రజావాణిని ఏర్పాటు చేసిన కలెక్టర్ క్రాంతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు, దివ్యాంగులు, వయోవృద్ధుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా దివ్యాంగులు, వయోవృద్ధులు తమ సమస్యలు, అవసరాలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందవచ్చునని, ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చెప్పారు. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల ప్రజావాణి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు.

## ముస్లిం సోదర సోదరిమణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**హనుమకొండ జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే గొప్ప పండుగ బక్రీద్ అని త్యాగం, సహనం రెండూ బక్రీద్ ఇచ్చే సందేశాలని అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరిమణులకు బక్రీద్ (ఈద్ ఉల్ అదా) శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నదానిలోనే లేనివారికి కొంతైనా పంచాలని సందేశం బక్రీద్ పండుగ ఇస్తుందని తెలిపారు. సహోదర భావాన్ని అంతా పంచుకోవాలని, కుల, మతాల వైషమ్యాలకు అతీతంగా అంతా కలిసి పండుగలు జరుపుకోవడం దేశ ఔన్నత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. మానవ జాతికి ధాన గుణమే ఉత్తమ గుణమని, దానికంటే గొప్ప త్యాగనిరతి లేదని వెల్లడించారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**హనుమకొండ జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే గొప్ప పండుగ బక్రీద్ అని త్యాగం, సహనం రెండూ బక్రీద్ ఇచ్చే సందేశాలని అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. నేడు బక్రీద్ పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని ఈద్గా లలో నిర్వహించే ప్రార్థనలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలో అందరూ పాల్గొని ప్రార్థనలు చేసుకోవాలని కోరారు.నగరంలో రేపు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ అధికారులు ఈద్గా ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ప్రార్థనల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్ని మతాలను గౌరవించే సంస్కృతి మందని పునరుద్ఘాటించారు.ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం పెద్ద పీట వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని గుర్తు చేశారు.ఓ మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ నిర్వహించుకునే పర్వదినం బక్రీద్ ఈ పండుగ జీవిత సత్యాలను తెలియజేస్తుందని,మనిషి తన జీవన గమనంలో ఎన్నో పరీక్షలు ఎదుకోవాల్సి ఉంటుందని వాటిని తట్టుకుంటూ సత్యం కోసం సిద్ధంగా నిలబడి అందుకోసం అవసరమైతే త్యాగాన్ని సిద్ధపడితేనే సత్ఫలితాలు అందుతాయని బక్రీద్ పర్వదినం నేపథ్యం ద్వారా తెలుస్తుందని అన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి... తక్షణమే న్యాయ విచారణ చేపట్టాలి

● సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్



**చిట్యాల, జూన్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఇప్పటివరకు 540 మందిని చట్ట విరుద్ధంగా హత్య చేశారని తెలిపారు.మృతుల్లో ఆదివాసీలు ఎక్కువగా ఉన్నారని అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అక్కడి ప్రజలు భయానక స్థితిలో జీవనం కొనసాగించాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడ్డాయని ప్రాథమిక హక్కులు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే న్యాయ విచారణ చేపట్టాలని అన్నారుఈ చట్టవిరుద్ధ హత్యలను సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మావోయిస్టులు కాల్పుల విరమణ ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కొనసాగించడం దుర్మార్గమని ఆయన అన్నారు. రాజ్యాంగ బద్ధంగా పరిపాలన చేయాలని అప్రజాస్వామిక పద్ధతుల్లో పాలన సాగుతుందన్నారు. శత్రు దేశాలపై యుద్ధం చేసినట్లు మధ్య భారతంలో భారత పౌరులపై యుద్ధం చేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

## పేదవాడి సొంత ఇంటి కల సాకారం

● ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు పట్టాలు అందజేసిన ఎంపీ డా.కడియం కావ్యం ● అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం ● పర్వతగిరి బిడ్డగా నేను ఎప్పుడూ మీకు రుణపడి ఉంటా: ఎంపీ డా.కడియం కావ్య





**హనుమకొండ, జూన్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం పర్వతగిరి, గాయత్రీ గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. నిరుపేదల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. నిరుపేద ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్లు ప్రతీక అని ఎంపీ పేర్కొన్నారు. నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న సోయి గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట నిరుపేదలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు పరుస్తున్నదన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, రైతు భరోసాతోపాటు సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నదన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వనున్నదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏది చేసిన పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తుందన్నారు.మా కుటుంబ సభ్యులు అంతా పుట్టి పెరిగిన నేల పర్వతగిరి అని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. పర్వతగిరి బిడ్డగా తానెప్పుడూ రుణపడి ఉంటానని, ఇక్కడి ప్రజలకు ఏ సమస్య వచ్చినా అది తీర్చడానికి తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేసారు. ఇక్కడి ప్రజల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిదని, ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలను పొందిన లబ్ధిదారులకు ఎంపీ డా.కడియం కావ్య శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ

● ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకోవాలి ● హుస్నాబాద్ నియోజకవర్గంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నీలం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. ఆ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. దేవాలయాల నిర్మాణంతో భక్తిభావం అలవడడంతో పాటు మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి రాజయ్య,కుమార్,రవీందర్, రమేష్,సురేందర్,రాజయ్య,మల్లేష్, మహేష్ ,రంజిత్, మహేష్, శ్రీనివాస్, రవి,శేఖర్,నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే ఎంతో మేలు

● కురవి మండల పరిషత్ అధికారి వీరబాబు







**కురవి, జూన్ 06(పి.సి. డబ్ల్యూ న్యూస్):** జయశంకర్ బడి బాటలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కురవి ప్రదానోపాధ్యాయులు మహమ్మద్ వహీద్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురవి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరబాబు మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలను మనమందరం కాపాడుకోవాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే ఎంతో మేలు అని , అందువలన మన గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించుదాం అని అన్నారు. ఈ గ్రామ సభకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య,కురవి గ్రామపంచాయతీ కార్యనిర్వాహణ అధికారిని విజయలక్ష్మి, వెలుగు సిసి కృష్ణయ్య, అంగన్వాడి కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హాజరైన వారిచేత డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మ గారు బడిబాట ప్రతిజ్ఞ చేయించారు.

## బలవన్మరణాల బలిపీఠం భారత్ కాకూడదు

● ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత ● ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్, సీరోలు ఎస్సై సిహెచ్ నగేష్..




**సీరోల్, జూన్ 06(పి.సి.డబ్ల్యూ న్యూస్):** జీవితం అనేది జీవించడానికేనని, ఆత్మ హత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని, వైఫల్యాలను వెక్కిరించి అఘాయిత్యాల ఆలోచనను మానుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన మనిషి పరిపూర్ణుడు అవుతాడని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు. సీరోలు మండలం కొత్తూరు (సి) గ్రామంలో ఇటీవల కాలంలో వరుసగా నలుగురు అత్మహత్యలు చేసుకోవడంతో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో మలిశెట్టి వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ పరికిపండ్ల అశోక్.సీరోలు ఎస్సై సిహెచ్ నగేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే, అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకు పోయినప్పుడే, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని అన్నారు. సీరోలు సబ్ ఇన్ స్పెక్టర్ నగేష్ మాట్లాడుతూ పిల్లలను కష్టాలు తెలిసే విధంగా.ధైర్యంగా ఎంతటి సమస్య ఐనా ఎదుర్కొనే విధంగా పెంచాలని తల్లిదండ్రులకు ఎస్సై సూచించారు .ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ గత ఇరవై సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు.. సీరోలు మండల ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీరాజిత మాట్లాడుతూ జీవిత సంఘర్షణ, ఆధ్యాత్మిక పరిష్కార మార్గాలు,యోగా తదితర అంశాలపై సోదాహరణగా వివరించారు.కొత్తూరు(సి) హైస్కూలు ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ యాకూబ్, మరియు అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్త శైలజ, ఎఎన్ఎం జ్యోతి.గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పగడాల క్రిష్ణా రెడ్డి,సూడి సందీప్ రెడ్డి.సీతరాములు. చిప్పరపల్లి వెంకన్న.సైదులు.స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## ఫీజుల భారంపై కదిలిన జర్నలిస్టులు

● డీఈఓ డాక్టర్ ఎ రవీందర్ రెడ్డి హామీతో ఊరట

**మహబూబాబాద్ జిల్లా , జూన్ 06(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పాత్రికేయుల పిల్లలకు ఫీజులలో రాయితీ కల్పించి ఆదుకోవాలని శుక్రవారం రోజున తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ యూ డబ్ల్యూ జే హెచ్-143) సంఘం జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, అర్బన్ అధ్యక్షుడు హనుమాండ్ల రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కార్యాలయంలో డాక్టర్ ఎ రవీందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య మాట్లాడుతూ సమాజంలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాల ప్రచారానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి పిల్లల చదువులకు అధిక ఫీజులు భారంగా మారుతున్నాయని, ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో అర్థం చేసుకొని జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇచ్చేలా విద్యాశాఖ చొరవ చూపాలని డి ఇ ఓ కి విజ్ఞప్తి చేయగా, జర్నలిస్టుల విజ్ఞప్తిని సావధానంగా విన్న డీఈఓ, జర్నలిస్టుల సమస్య పట్ల సానుకూలంగా స్పందిస్తూ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో త్వరలోనే చర్చించి, పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీల విషయంలో నిబంధనలకు అనుగుణంగా తగిన న్యాయం జరిగేలా చూస్తానని డి ఈ ఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కో కన్వీనర్ గౌస్ పాషా, సీనియర్ పాత్రికేయులు రాచగొల్ల సత్యం, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, అమ్మటి వెంకన్న, కోశాధికారి తోకల రామ చంద్రు, తప్పెట్ల రాజు, గుంటి శ్రీధర్, చక్రదర్, కుమార్, తక్కెలపల్లి శ్రీనివాస్, మాదాసు మహేష్, మాలోత్ సీతారాం నాయక్, ఇండ్ల మహేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ తేజావత్ శ్రీను, గిరిజన పాత్రికేయుల నాయకుడు లావుడియా మనోహర్ చౌహాన్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# కిసాన్ రైతు మేళలో ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు








**జమ్మికుంట,జూన్06(పీసీడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను మర్యాద పూర్వకంగా కలిసిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆయిల్ ఫామ్ సాగుకై కిసాన్ రైతు మేళ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను శుక్రవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మర్యాద పూర్వకంగా కలిశారు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివ తుమ్మల నాగేశ్వర్ రావు శాలువాతో సత్కరించారు అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కిసాన్ రైతు మేళలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి తిలకించారు.

# పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇందిరమ్మ ఇండ్లు

- **కాంగ్రెస్‌తోనే పేదలకు సొంతింటి కల సాకారం: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**





**నర్సంపేట, జూన్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇందిరమ్మ ఇండ్లు, కాంగ్రెస్ తోనే పేదలకు సొంతింటి కల సాకారం అవుతుందని, పేద ప్రజల జీవితాల్లో నేడు అసలైన పండుగ వాతావరనం కనిపిస్తుందని, నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా నేడు శుక్రవారం నాడు నర్సంపేట పట్టణానికి చెందిన, 01,04,14,15,17,18,వార్డు ల్లో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గులు పోయించి కొబ్బరికాయలు కొట్టిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు ఒక్క గ్రామం కూడా లేదని, పదేళ్లలో పరిపాలించిన బిఆర్ఎస్ పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు, పేద ప్రజల సంక్షేమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు, అర్హులకు మాత్రమే ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, ప్రజా ప్రభుత్వంలో అర్హులకు న్యాయం చేయాలనేదే నా ఆకాంక్షాన్ని, ప్రతిపక్షాల మోసపూరిత మాటలలో పడద్దని అన్నారు, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# ఏసిపిని కలిసిన మండల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ

**పరకాల, జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండల ఎరువులు పురుగుమందులు, విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ పరకాల అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరకాల ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏసీపీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసిపి నూతన కమిటీ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లకు, ప్రధాన కార్యదర్శి నవత బ్రదర్స్ శివాజీకి, కోశాధికారి మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ కు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... విత్తనాలు ఎరువులు పురుగు మందులు వ్యాపారులు నాణ్యమైన విత్తనాలు ఎరువులను రైతులకు అందించే విధంగా నాణ్యత ప్రమాణాలతో తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యాపారస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయ స్వాగత తోరణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం

- **సొంత నిధులతో స్వాగత తోరణాన్ని నిర్మించిన మాజి ఎమ్ పి పి దేవానంద్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయ స్వాగత తోరణాన్ని ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.సొంత నిధులతో ఆలయ తోరణాన్ని నిర్మించడం పట్ల మాజీ ఎంపీపీ దేవానంద్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి 5 లక్షల రూపాయల విరాళం అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి అనునిత్యం తన దైవభక్తిని చాటుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ నూతన దేవాలయం నిర్మాణం జరిగిన విరాళాలు అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. ఇటీవల పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో గల సీతారామ దాసంజేనేయ స్వామి దేవాలయంలో "శ్రీ భవానీ కోటి పార్థవ పంచ ముఖ లింగేశ్వర స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల విరాళం అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన తోగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారిని కలిసి ఆశీర్వాచనాలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లోనూ ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

- త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ
- అల్లా దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



**హనుమకొండ జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్ )పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

# ఉబ్బసానికి చేప ప్రసాదంతో ఉపయోగం నిల్




- **ఉబ్బస వ్యాధిగ్రస్తులకు శాస్త్రీయ వైద్యం ప్రభుత్వ కర్తవ్యం**
- **జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యుల ఉద్ఘాటన**

**ఖమ్మం, జూన్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఉబ్బసానికి చేప ప్రసాదం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని, దీని వల్ల అనేక దుష్ఫలితాలు ఒనగూరుతాయని ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యులు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని యుటిఎఫ్ కార్యాలయంలో చేపప్రసాదం–ఉబ్బసానికి ముందు కాదు' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యులు సి.భారవి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్పివి గణేష్‌బాబు, కొప్పు ధనమూర్తి, గోపగాని సురేందర్ పాల్గొని ప్రసంగించారు. ఉబ్బసం అనే వ్యాధి చాలా మందికి అనాదిగా ఉందని, సాధారణంగా వేసవి కాలం నుండి వర్షాకాలానికి మారే క్రమంలో అనేక ఎలర్జీలతో పాటు శ్వాస సంబంధమైన ఎలర్జీలు కూడా వస్తుందని, ఉబ్బసం ప్రధానంగా వాయు సంబంధ కాలుష్యాల వల్ల సోకే వ్యాధి అని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల్లో తయారయ్యే మ్యూకస్ గొంతు ద్వారా తరచూ రావడం జరుగుతుందన్నారు. ఈ మ్యూకస్ లేదా తెమడను చేప తింటుందనే అపోహ ప్రల్లో నాటుకపోయిందని, దీనిని ఆసరాగా చేసుకుని అనేక ప్రాంతాల్లో చేప ప్రసాదం పేరుతో ఇవ్వడమనేది పెద్ద మూఢనమ్మకంగా వక్తలు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.మోహన్, కె.రామారావు, కోశాధికారి టి.శివన్నారాయణ, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు, ఎస్వి ఆర్ పురుషోత్తమరావు, టి.రాఘవయ్య, ఆర్.శ్రీరాములు, డాక్టర్ సుబ్బారావు, జిల్లా నాయకులు నామా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు. **చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదు : సి.భారవి, ప్రముఖ వైద్యులు** చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు సి.భారవి పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్త్మా అనేది దీర్ఘకాలిక వ్యాధి అని, దీనికి చేప ప్రసాదం ఇవ్వడం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని అన్నారు. ఈ ప్రసాద పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించడం సరైంది కాదన్నారు. దీనిపై జెవివి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటివి విరివిగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. **చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదు : ఎస్.వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు** ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదని ప్రముఖ వైద్యులు ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదన్నారు. చేప ప్రసాదం తీసుకోవడం వల్ల ఉబ్బసం తగ్గకపోకపోవడంతో పాటు అనేక దుష్ఫలితాలు ఉంటాయన్నారు. ఆస్మాకు దీర్ఘకాలిక వైద్యం ఉందని, ప్రజలు అపోహ పడి చేప ప్రసాదం తీసుకుని అనేక దుష్పరిణామాలకు లోను కావద్దని సూచించారు. **చేప ప్రసాదంతో నష్టం : కొప్పు ధనమూర్తి, ప్రముఖ వైద్యులు** ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో నష్టం వాటిల్లుతుందని ప్రముఖ వైద్యులు కొప్పు ధనమూర్తి పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకా లిక వ్యాధి అయిన ఆస్మాకు శాస్త్రీయత ఉన్న మందులు ఉన్నాయ న్నారు. చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదన్నారు. బతికున్న చేపను నోట్లో వేయడం వల్ల అది కడుపులోకి పోకుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్తే ప్రాణాలు పోయే ప్రమాదముందని అన్నారు. దీని వల్ల నష్టమే అధికమన్నారు. **చేపప్రసాదానికి శాస్త్రీయత లేదు : ఎస్పివి కిషోర్‌బాబు, ప్రముఖ వైద్యులు** చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు ఎస్పివి కిషోర్ బాబు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదం వల్ల జబ్బు తగ్గకపోగా రోగం పెరిగే అవకాశముందన్నారు. ఆస్మాకు ప్రత్యేక ముందు కనిపెట్టారని, ఇది దీర్ఘకాలిక వ్యాధి అని అన్నారు. అశాస్త్రీయమైన మందులు వాడవద్దని సూచించారు. చేపప్రసాద పంపిణీకి ప్రభుత్వం ప్రోత్సహించడం సరైంది కాదని అన్నారు. **చేపప్రసాద నష్టాలపై అవగాహన పెంచాలి : గోపగాని సురేందర్, ప్రముఖ వైద్యులు** చేప ప్రసాదం వల్ల జరిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రముఖ వైద్యులు గోపగాని సురేందర్ పేర్కొన్నారు. జెవివి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జెవివి కార్యక్రమాల వల్ల ప్రసాదానికి వెళ్లే జనాభాను తగ్గించగలిగామన్నారు. ఇంకా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయత లేని ప్రసాదం వినియోగించడం వల్ల అనేక దుష్ఫలితాలు కలుగుతాయన్నారు.

# నాణ్యమైన ఆహారము అందించాలి.!

- ఇన్చార్జి డిఈఓ మధుసూదన్




**హనుమకొండ, జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాస్థాయిలో కొత్త మెనూ ప్రకారము నాణ్యమైన ఆహారం పదార్థాలను వండి వడ్డించాలని అన్నారు.నిర్దేశించిన 50పి ప్రకారము ఆహార పదార్థాలను వండాలని కేజీబీవి,టిఆర్ఐజిఎస్, యుఆర్ఎస్ గర్ల్స్ హాస్టల్ నందు పని చేసే వంట సిబ్బందికి ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం కేజీబీవి హనుమకొండ నందు నిర్వహించారు ఇందులో 67 మంది వంట సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హనుమకొండ ఇన్చార్జి డిఈవో మధుసూదన్ హాజరై మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో మెనులో మారిన వంటకాలు నేర్చుకుని అమలు చేయాలని అన్నారు. సరైన పోషకాలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. జిఈసిఓ సునీత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డిఆర్పి సునీత ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# స్కాలర్‌షిప్ స్కీమ్ అభ్యర్థుల జాబితా వెబ్‌సైట్‌లో చూడండి

**హనుమకొండ, జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** 24నవంబర్ 2024న జరిగిన నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ పరీక్ష నవంబర్ 2024కి ఎంపికైన అభ్యర్థుల జాబితాను విద్యార్థులు, ప్రజల సమాచారం కోసం http//bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఉంచినట్లు ఇక్కడ తెలియజేయబడింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో బిజెపికి లాభం చేకూర్చే యత్నం

● డివిజన్ల పునర్విభజన సాకుతో ముస్లింలు, దళితుల ఓట్లు చీల్చేశారు ● దళితులు, ముస్లింలు ప్రజాప్రతినిధులు కాకుండా మున్సిపల్ అధికారుల కొత్త రకం కుట్రలు ● ఎంఐఎం డివిజన్లను ముక్కలు చేయడం వెనుక ఎవరి హస్తముంది ● బిజెపి కనుసనల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు కనిపిస్తోంది ● బిజెపికి అనుకూలంగా చేశారనే ఆలోచన రాకుండా.. దొంగే దొంగ అన్నట్లు ఎంఐఎంపై బీజేపీ నేతల విమర్శలు ● 45, 47, 34, 54, 43, 26 డివిజన్లను ఏ ప్రాతిపదికంగా ముక్కలు చేశారు.. ● పాత ప్రాతిపదికనే ఈడివిజన్లను కొనసాగించాల్సిందే ● మార్పులు చేర్పులు స్వల్పంగా ఉండాలి కానీ ఏకంగా రూపురేఖలనే మార్చేస్తారా ● డివిజన్ల పునర్విభజనపై జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తాం ● అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు ఎంఐఎం వెనుకాడదు ● తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉందా లేక బిజెపి పాలిస్తుందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి ● డివిజన్ల పునర్విభజనపై ఘాటు విమర్శలు ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్



**కరీంనగర్ టౌన్ జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కరీంనగర్ లో మాత్రం బీజేపీ కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు కనిపిస్తోందని, పలు అనుమానాలు తలెత్తుతున్నాయని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, శుక్రవారం ఒక ప్రకటనలో సంచలన ఆరోపణలు చేశారు. డివిజన్ల డీలిమిటేషన్ పేరుతో మెజారిటీగా ఓట్లు వద్ద డివిజన్లలో దళితులు ముస్లింల ఓట్లను ఇతర డివిజన్లలో ఒకరికి ఒకరు కలవకుండా ఛీల్చేశారని ఇది కేవలం బిజెపి పార్టీకే లాభం చేకూరడం కోసం మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలవడం కోసం చేసిన కుట్రగా అభివర్ణించారు. దళితులు ముస్లింలు, కార్పొరేటర్లుగా గెలిచి మున్సిపల్ లో అడుగు పెట్టకూడదనే దురాలోచనతో బిజెపి పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో లాభపడాలనే కార్యాచరణ ఇప్పటినుంచే మొదలుపెట్టిందని విమర్శించారు. ఎంఐఎం డివిజన్లలో దళితులు, ముస్లింలు మెజారిటీగా ఉన్న డివిజన్లను ముక్కలు చేయడం వెనుక ఎవరి హస్తము ఉందని ప్రశ్నించారు. బిజెపి కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు తమ అనుమానాలకు ఈ అంశాన్ని పరిశీలిస్తే బలం చేకూరుస్తోందని దుయ్యబట్టారు. బిజెపికి అనుకూలంగా చేశారనే ఆలోచన ప్రజల్లో రాకుండా దొంగే దొంగ అన్నట్లు ఎంఐఎం పార్టీపై బిజెపి నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. 34, 54, 45, 47, 43, 26 డివిజన్లను ఏప్రాతిపదికన ముక్కలు చేశారని ఇది కేవలం కుట్రతో ఎంఐఎం పార్టీ గెలవకుండా అడ్డుకోవాలన్న బిజెపి ఆలోచన విధానం అమలు చేయడంలో ఏ అధికారుల పాత్ర ఉందో గమనించి వారిని సస్పెండ్ చేయాలని, పాత ప్రాతిపదికనే డివిజన్లను కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు. డివిజన్లో పునర్విభజనలో మార్పులు చేర్పులు స్వల్పంగా ఉండటం చూసాము కానీ ఏకంగా ఒక డివిజన్ కు సంబంధించిన ఓట్లను సంబంధంలేని డివిజన్ కు కలపడం వెనుక బిజెపికి లబ్ధి చేకూర్చే ఉద్దేశం తప్ప మరొకటి లేదన్నారు. డివిజన్ల పునర్విభజనపై జిల్లా కలెక్టర్ ను త్వరలో ఎంఐఎం పార్టీ తరఫున ప్రతినిధి బృందం కలుస్తుందని వినతి పత్రాన్ని అందిస్తుందని అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు ఎంఐఎం పార్టీ వెనుకాడ బోధని పేర్కొన్నారు. తమ పార్టీ కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించి తమ అభ్యంతరాలను మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు అందజేశారని చెప్పారు. అధికారులు పాత పద్ధతిలోనే డివిజన్ల పునర్విభజనను కొనసాగించాలని లేనిపక్షంలో ఎంఐఎం పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

## 11 ఏళ్ల మోదీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు...





● వరల్డ్ నెంబర్ 1 లీడర్ ప్రధాని మోదీ... ● వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా, చారిత్రక, సాహసోపేత నిర్ణయాలతో 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలన... ● 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతం చేయాలి...

**తిమ్మాపూర్,జూన్06(పీసీడబ్ల్యూ న్యూస్):** 11 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, గ్లోబల్, వరల్డ్ మోస్ట్ పాపులర్ నంబర్ వన్ లీడర్ స్థానంలో ప్రధాని మోదీ ఉన్నారని, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో 2014 నుండి మోడీ ప్రభుత్వ పాలన విజయవంతంగా కొనసాగుతుందని బిజెపి నాయకులు, తిమ్మాపూర్ మండలం ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశానుసారం, రాష్ట్ర పార్టీ సూచన మేరకు, 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్ప సాకారం పేరిట తిమ్మాపూర్ మండలంలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున మహాత్మా నగర్ లోని శ్రీ తపాలా లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కళ్యాణ మండప ప్రాంగణంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గుజ్జ సతీష్, అధ్యక్షత వహించిన బొంతల కళ్యాణ్ చంద్ర, మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నాయకత్వంలో భారతదేశ దిశా దశ మారిందన్నారు. ఆత్మనిర్భార్ భారత్ , మేకిన్ ఇండియాతో దేశం తిరుగులేని శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న సంచలన, చారిత్రక నిర్ణయాలు దేశాన్ని ప్రగతి పతంలోకి తీసుకువెళ్లాయన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఉగ్రవాదుల స్థావరాలను మట్టు పెట్టి ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు వెన్నులో వణుకు పుట్టించి దాయాదిదేశంపై సాధించిన చారిత్రక విజయంతో దేశ కీర్తి , ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే 11 ఏళ్ల మోదీ విజయవంత పాలన ప్రస్థానంపై జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ సంకల్ప సాకారం పేరిట పలు కార్యక్రమాలను , ప్రోగ్రాంలను చేపట్టాలని జాతీయ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ ప్రోగ్రాంలన్నీ బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ప్రధానంగా జూన్5,న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 15 రోజులపాటు తమ తమ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ముఖ్యంగా అమ్మ పేరిట ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను చేపట్టాలని , పార్టీ సూచన పత్రంలో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేపట్టాలని సందర్భంగా పిలుపునిచ్చారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ, ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. సమావేశానంతరం అనంతరం శ్రీ తపాలా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ కళ్యాణమండప ప్రాంగణం వద్ద బిజెపి శ్రేణులు పలు మొక్కలు నాటారు.

## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హుజరాబాద్ ఆధ్వర్యంలో “ఆచార్య “జయశంకర్ బడిబాట కార్యక్రమం”2025



**హుజరాబాద్,జూన్06(పీసీబ్ల్యూ న్యూస్):** హుజరాబాద్ పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, బోరగాల తిరుమల మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో “ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంబి2025” నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజరాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసాని సమ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొరగాల తిరుమల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల మనుగడ కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, మధ్యాహ్న భోజనం, రెండు జతల స్కూల్ యూనిఫామ్స్, నూతనంగా పాఠశాలలో ఆరో తరగతి చేరే విద్యార్థులకు ఒక జత షూ, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అన్నీ ఉచితంగా విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజునే అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల వసతులు మరుగుదొడ్లు, ప్యూరిఫై డ్రింకింగ్ వాటర్, భోజనం తినడానికి డైనింగ్ హాల్, విద్యార్థులు విద్యతో పాటు విద్యా సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి పాఠశాల గ్రంథాలయం, విద్యార్థులు శారీరక శ్రమ చేయడానికి ఆటలు, విద్యార్థుల మానసిక ఉల్లాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యతోపాటు విజ్ఞానం పెంచుకోవడానికి సైన్స్ఎగ్జిబిషన్, విహారయాత్రలు, అలాగే ఫీల్డ్ ట్రిప్స్ మొదలగు సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కల్పిస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థి పైన చదువుపై ప్రత్యేకమైన శ్రద్ధతోపాటు, వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకొని వారికి ప్రత్యేకమైన శిక్షణతో పాటు విద్యా బోధనలు అందించడం జరుగుతుంది. విద్యార్థులు విద్యా పట్ల అనేకమైన మానసిక ఒత్తిడీలకు గురికాకుండా వారికి ప్రముఖుల చేత మోటివేషన్ తరగతులు, అలాగే మెడిటేషన్,యోగా తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసాని. సమ్మయ్య మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఒక ప్రభుత్వ ఉపాధ్యాయునిగా, అలాగే ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ గా కొనసాగుతున్నానని తెలిపారు. సమ్మయ్య మాట్లాడుతూ పాఠశాలలోనీ డైనింగ్ హాల్ కు గ్రిల్స్ తో పాటుగా వైట్ వాష్ పెయింటింగ్ తన సొంత ఖర్చులతో వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఇమ్రాన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, రిటైర్డ్ హెడ్మాస్టర్లు వేల్పుల రత్నం, గుంటి రాజయ్య, రిటైర్డ్ పిడి సొల్లు సారయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సాదుల రవీందర్ బాబు, పాత్రికేయుడు కేసరి మధుకర్ రావు, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, బండ కిషన్. పాఠశాల ఉపాధ్యాయ బృందం పలకల ఈశ్వర్ రెడ్డి, ఆసియా, రోజా రాణి, మాధవి లత, మారుతి ప్రసాద్, ఇమ్మడి సంపత్ కుమార్, శ్రీనివాస్, శ్రావణి, రాములు, శోభారాణి, సీఆర్పీలు రంగు దామోదర్, అమరేందర్ గౌడ్, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ భూపాల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమావేశానంతరం ర్యాలీ నిర్వహించారు.



## తహసీల్దార్ కర్ర శ్రీపాల్ రెడ్డి భౌతిక ఖాయానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**హనుమకొండ, జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం ఉదయం గుండె పోటుతో పరమపదించిన హనుమకొండ మండల తహసీల్దార్ కర్ర శ్రీపాల్ రెడ్డి భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళీలు అర్పించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ పి ప్రవీణ్య, అడిషనల్ కలెక్టర్, తహసీల్దార్ లు, అధికారులు. విధి నిర్వహణలో నిత్యం ప్రజల పక్షాన నిబద్ధతతో పనిచేసిన శ్రీపాల్ మరణవార్త చాలా బాధాకరమని ఎమ్మెల్యే నాయిని విచారం వ్యక్తం చేశారు. శ్రీపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు

## జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**- కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, జూన్ 6 (పిసి డబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, సౌభ్రాతుత్వంతో ఎలాంటి విభేదాలు లేకుండా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అన్ని మతాలను గౌరవించే భారతదేశ సంస్కృతిలో బక్రీద్ పండుగ విశేష స్థానం కలిగి ఉందని ఆయన అన్నారు. ఈ పండుగను శాంతియుతంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో కూడిన సుఖసంతోషాలు నిండిన జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు.

### ఖనిలో ఘనంగా అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కాంపల్లి సతీష్ జన్మదిన వేడుకలు

**గోదావరిఖని: జూన్ 6 (పిసి డబ్ల్యూ న్యూస్):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కాంపల్లి సతీష్ జన్మదిన వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. కాంపల్లి సతీష్ పుట్టిన రోజును పురస్కరించుకొని శుక్రవారం గాంధీ నగర్‌లోని ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ పిల్లల ఆశ్రమంలో పిల్లల మధ్య కాంగ్రెస్ పార్టీ 27వ డివిజన్ అధ్యక్షుడు కల్వల రంజిత్ ఆధ్వర్యంలో కాంపల్లి సతీష్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, పిల్లలకు స్వీట్లు, నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్షలు ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# సదాశివపేటలోని వివిధ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు

### ● ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన గడిల రామ్ రెడ్డి















**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేసి, మార్క్ చేసి ముగ్గు పోసి, శంకుస్థాపన చేసిన సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ మాధవ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, ఏ ఈ రేష్మ, గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఒగ్గు శ్రీనివాస్, భీమ్సేనారెడ్డి, ఆత్మకూరు గ్రామ నాయకులు సర్పంచ్ గంగన్న, డైరెక్టర్ యూసుఫ్, బింబాదార్ చారి, పాష, శ్రీనివాస్, రాములు, బసవరాజ్, సిద్ధన్న, అనంతి, రాజశేఖర్, నర్సింలు, లక్ష్మయ్య, బీరయ్య, మహేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు మిగతా నాయకులు పాల్గొన్నారు.కోల్కూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి చేతులమీదుగా భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఇ మాధవ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, ఎ ఇ రేష్మ, గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఒగ్గు శ్రీనివాస్, గంగన్న, భీమ్సేనారెడ్డి, దింపాదర్ చారి, యూసుఫ్, గ్రామస్తులు మాణిక్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సంగయ్య, చంద్రయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.నిజాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి చేతుల మీదుగా భూమీ పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఇ మాధవ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, ఎ ఇ రేష్మ, గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఒగ్గు శ్రీనివాస్, గంగన్న, శేఖర్ బసవరాజ్ భీమ్సేనారెడ్డి, బింబాదర్ చారి, యూసుఫ్, గ్రామస్తులు,సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ శైలేందర్ రెడ్డి, కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్, ఉడుముల మల్లేశం, అమృత రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.రెజింతల్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి చేతులమీదుగా భూమీ పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఇ మాధవ రెడ్డి,ఎంపీడీవో లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, ఎ ఇ రేష్మ, గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఒగ్గు శ్రీనివాస్, గంగన్న, శేఖర్ బసవరాజ్ భీమ్సేనారెడ్డి, బింబాదర్ చారి, యూసుఫ్, గ్రామస్తులు మాజీ సొసైటీ చైర్మన్ ఆశిరెడ్డి మల్కయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.కోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి చేతుల మీదుగా భూమీ పూజ చేయడం జరిగింది. డిఇ మాధవ రెడ్డి గారు, ఎంపీడీవో లక్ష్మి గారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న గారు, ఎఇ రేష్మ, గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఒగ్గు శ్రీనివాస్, గంగన్న, శేఖర్ బసవరాజ్ భీమ్సేనారెడ్డి, బింబాదర్ చారి, యూసుఫ్, గ్రామస్తులు ఆబేదుసేన్ , డైరెక్టర్ శివకుమార్, దశరథ్, మక్బూల్, బక్కప్ప, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు మిగతా గ్రామస్తులు పాల్గొన్నారు.మెలిగిరిపేట్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి మండల తహసిల్దార్, సమస్యలపై వినతులు స్వీకరించి పరిష్కార మార్గం చూపుతామన్నారు.మెలిగిరి పేట్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి చేతులమీదుగా భూమీ పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఇ మాధవ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, ఎ ఇ రేష్మ, గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఒగ్గు శ్రీనివాస్, గంగన్న, శేఖర్ బసవరాజ్ భీమ్సేనారెడ్డి, బింబాదర్ చారి, యూసుఫ్, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, షాబుద్దీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.సూరారం గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి చేతుల మీదుగా భూమీ పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఇ మాధవ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, ఎ ఇ రేష్మ, గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఒగ్గు శ్రీనివాస్, గంగన్న, శేఖర్ బసవరాజ్ భీమ్సేనారెడ్డి, బింబాదర్ చారి, యూసుఫ్, గ్రామస్తులు మగ్దుమ్ పటేల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు మిగతా గ్రామస్తులు పాల్గొన్నారు.నాగసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ సంతోష్, గ్రామపంచాయతీ సెక్రటరీ, హౌసింగ్ ఏఈ రేష్మ, గంగన్న, ఒగ్గు శ్రీనివాస్, యూసూఫ్, బసవరాజ్ గ్రామస్తులు పలాడి మోహన్, రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిగతా గ్రామస్తులు పాల్గొన్నారు.

---

## మాజీ ఎమ్మెల్యే రాజయ్యను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు!

### ● ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ముసలి కన్నీరు కారుస్తున్న రాజయ్యను చూస్తుంటే జాలి వేస్తుంది ● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి

**హనుమకొండ, జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ఎమ్మెల్యే రాజయ్యని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గత పది ఏళ్ల కాలంలో ఏ ఒక్కరికి ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కొత్తపల్లి గ్రామంలో కొందరికి ఇల్లు రా లేదని వాళ్ళ ఇంటి వద్దకు వెళ్లి వారిని కలిసి రెచ్చగొడుతూ వారిలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత రావాలని ప్రయత్నాలు చేస్తున్నాడని ఆయన ప్రయత్నాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కొత్తపల్లి గ్రామంలో మొదటి విడతగా ఇందిరమ్మ ఇల్లు




20 మందికి ఇచ్చామని రెండో విడతలో మిగతా వారికి అందిస్తామని తెలిపారు. ఐదుగురికి ఇల్లు రాలేదని వారితో కలిసి నిరసనలు చేయడం వల్ల ప్రయోజనం ఏమీ లేదని అన్నారు. గత పదేళ్ల కాలం పాటు ఎమ్మెల్యేగా ఉన్న రాజయ్య అయిదుగురు వ్యక్తులు కనిపించలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే వారికి ఇండ్లు లేవా గతంలో లేవా అనేది తెలుసుకొని మాట్లాడాలని తెలిపారు . రాజయ్యకు చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం ఇల్లు రాలేదని అంటున్న ఐదుగురికి గతంలోనే డబల్ బెడ్ రూములు ఇవ్వచ్చు కదా అని ప్రశ్నించారు. అప్పుడు గుర్తు రాని బాధితులు ఇప్పుడు గుర్తొస్తున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదునం చేసే చర్యలు మానుకోవాలని హితవు పలికారు. గతంలో ఎమ్మెల్యేగా ఉండి ప్రతి పనిలో కమిషన్లు తీసుకున్న మీరు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించడం సరికాదని ఉన్నారు. అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న కడియం పనితీరును ఓర్వలేక అక్కసుతో రాజయ్య అవాకులు చవాకులు మాట్లాడుతున్నాడని ప్రజలు గమనిస్తున్నారని ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజయ్యను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలోనే అనేక అభివృద్ధి పనులు చేస్తుంటే సలహాలు ఇవ్వాలని అంతేగాని అభివృద్ధి పనులను వ్యతిరేకించడం సరైన పద్ధతి కాదన్నారు. మరో మారు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

---

## టేకుమట్ల గ్రామ ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు

**జైపూర్ జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీసు వారి ఆధ్వర్యంలో టేకుమట్ల గ్రామ ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.సి.పి వెంకటేశ్వర్లు గారు సి.ఐ వేణు చందర్ గారు ఎస్.ఐ శ్రీధర్ గారు అలాగే గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



---

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు





### ● ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంత ఇంటి కల నెరవేరబోతుంది ● ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

**హనుమకొండ జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మరియు ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఖుషి లన్స్ లో ఏర్పాటు చేసిన ఆయా మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలేరు, ధర్మసాగర్ మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం వేలేరు, ధర్మసాగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పిసిసి పరిశీలకులు వినయ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 9వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే నాకు చెప్పాలని వాళ్ళ పని నేను చూస్తానని చెప్పారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. మన ఆలోచన అంతా నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉండాలని, మన సంకల్పానికి ఏదీ అడ్డు కాకూడదని వెల్లడించారు. ఎంత కలుపుకుపోవాలని చూసినా ఇంకా కొంత అభిప్రాయ బేధాలు ఉన్నాయని, వాటిని పక్కన పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. నియోజకవర్గంలో మన బలం పెరిగిందని, చిన్న చిన్న కారణాలతో బలహీనం చేసుకోవద్దని కోరారు. మనలో మనకే తాగదాలు వద్దని అందరం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని పాత, కొత్త అనే విషయాన్నీ మర్చిపోవాలని సూచించారు. నాకు, పార్టీకి కావాల్సింది సమర్థవంతమైన నాయకత్వమని స్పష్టం చేశారు. ఏఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు పని చేసే వారు కావాలని తెలిపారు. నియోజకవర్గంలో భిన్న నాయకత్వాలకు చోటు లేదని, అలాంటి అవసరం కూడా లేదని పేర్కొన్నారు. పార్టీ పరిశీలకుల నిర్ణయం మేరకే పదవులు ఉంటాయని, ఎవరి సామర్థ్యాన్ని బట్టి వారికీ అవకాశాలు వస్తాయని అన్నారు. అందుకు ప్రతీ ఒక్కరూ పార్టీ పరిశీలకులకు సహకరించాలని కోరారు. అందరిని కలుపుకొని సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేసే వారిని గ్రామ, మండల స్థాయిలో రాజకీయంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నిజాయితీగా పని చేసే వాళ్ళు మాత్రమే ముందుకు రావాలని తెలిపారు. మనందరం కలిసి నియోజకవర్గంలో, మండలంలో, గ్రామంలో పార్టీని బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డివో తహసీల్దార్, ఎంపిడివో, ఇతర అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** బక్రీద్ పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని,ఈ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని, ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతుందని తన సందేశంలో ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి నాడు,నేడు, ఏనాడైనా ఆచరణీయం,అనుసరణీయం అని... ప్రేమ, శాంతి, సహనం,దయ,కరుణ,సత్యం గురించి ఉద్భోదించారని చెప్పారు. నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసానికి స్వస్తి పలుకుతూ శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని, మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా తెలంగాణ ముస్లిం సమాజానికి ఎమ్మెల్యే నాగరాజు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఘనంగా బక్రీద్ పర్వదినం జరుపుకోవాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.

## చత్తీస్గఢ్ పోలీసుల అదుపులో పది మంది మావోయిస్ట్ నాయకులు



**హైదరాబాద్ జూన్ 6 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మావోయిస్ట్ నాయకులు బండి ప్రకాష్, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్ ,మద్దెడు ఏరియా కార్యదర్శి సీటు, రామన్న డిసి మెంబర్, మున్నా, సునీత, మహేష్ లతో పాటు పది మంది మావోయిస్ట్ నాయకుల కు పోలీసులు ప్రాణ హాని తలపెట్టకుండా వెంటనే కోర్ట్ లో హాజరు పరచాలి.. పౌర హక్కుల సంఘం తెలంగాణ..ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలోని ఒక గ్రామంలో నిన్న మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ మెంబర్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబెర్ మైలారపు ఆడేళ్ళు ఏ భాస్కర్, బండి ప్రకాష్, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్ ,మద్దెడు ఏరియా కార్యదర్శి సీటు, రామన్న డిసి మెంబర్, మున్నా, సునీత, మహేష్ లతో పాటు పది మంది మావోయిస్ట్ నాయకుల ను పోలీసులు ప్రాణాలతో పట్టు కొన్నారు. నిన్న సుధాకర్ ను ఎన్కౌంటర్ పేరున హత్య చేశారు. అలాగే ఈరోజు సాయంత్రం భాస్కర్ ను కూడా ఎన్కౌంటర్ పేర్న హత్య చేశారు. ఇంకా వారి అదుపులోని బండి ప్రకాష్, మిగతా మావోయిస్టు నాయకులను ఎన్కౌంటర్ పేరున హత్య చేసే ప్రమాదముంది, వారికి ఎలాంటి హాని తల పెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని పౌరహక్కుల సంఘం తెలంగాణ డిమాండ్ చేస్తున్నది . ప్రాణాలతో దొరికిన దొరికిన మావోయిస్టు నాయకులను ఎన్కౌంటర్ పేరా హతమార్చడం రాజ్యాంగ విరుద్ధం చట్ట వ్యతిరేకం.దేశవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులు, ,ప్రతిపక్ష పార్టీలు దీన్ని ముక్త కంఠం తో ఖండించాలని కోరుతున్నాం. మావోయిస్ట్ పార్టీ ప్రకటించినట్లు గా కేంద్ర ప్రభుత్వం కూడా కాల్పుల విరమణ ప్రకటించి,మావోయిస్ట్ పార్టీ తో శాంతి చర్చలు జరపాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ డిమాండ్ చేస్తుంది. 1.ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, అధ్యక్షుడు,పౌర హక్కుల సంఘం తెలంగాణ .2. నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి,పౌర హక్కుల సంఘం తెలంగాణ .8-30 రాత్రి, 6 జూన్2025.హైదరాబాద్..

## పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్లో ఉచిత వసతిని వినియోగించుకోండి



**బయ్యారం,జూన్ 6(పి సిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినిలకు ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ నందు భద్రతకు భరోసానిస్తూ ఉచిత వసతి,భోజన సదుపాయం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.విద్యార్థినీలు ఊరి దాటి బయట అడుగుపెట్టాలంటే భద్రత ప్రధాన సమస్యగా ఉంటుంది.బయ్యారం జూనియర్ కళాశాలలో చదువుకునే ఆడపిల్లలకు ఇలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్స్ అందుబాటులోకి తెచ్చింది.ఇక్కడ ఇంటర్మీడియట్, డిగ్రీ చదివే విద్యార్థినిలకు అన్ని సౌకర్యాలతో ఉచిత హాస్టల్ వసతి,భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు.విద్యార్థినీల తల్లిదండ్రులు ఈ విషయం గమనించి బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఈ హాస్టల్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,హాస్టల్ వార్డెన్ కోరుతున్నారు.

## ప్రారంభమైన జయశంకర్ బడిబాట కార్యక్రమం

**బయ్యారం, జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో శుక్రవారం బడిబాటలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామసభలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పోటీ ప్రపంచంలో విద్య యొక్క ఆవశ్యకతను ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి చెబుతూ ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాముఖ్యతను పాఠశాలలో ఉండే నాణ్యమైన విద్యను,అలాగే తెలుగు,ఇంగ్లీష్ మధ్యమాలలో బోధన ఉన్నతమైనటువంటి విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉండడం ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణము, దుస్తుల పంపిణితో పాటు పుస్తకాలు,నోట్ బుక్స్, పౌష్టికాహారం ఉచితంగా అందించడం విద్యార్థులకు వరమని తల్లిదండ్రులకు వివరించారు.అనంతరం జయశంకర్ పడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, ఆర్, వెంటేశ్వరరావు,కొంపెల్లి బిక్షం,రామేశ్వరరావు, రవీందర్,దస్తగిరి,కొలిపాక శ్రీనివాస్, లక్ష్మయ్య, హథిరామ్,విజయ,నజీమా సైదాబీలు పాల్గొన్నారు.



# సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా అధిక లాభాలు

**● జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నర్సంపేట, జూన్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర కార్యక్రమాన్ని చెన్నారావు పేట మండలం అమీన్‌బాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్ రైతులు ఒక నెల వరి పంటను ఆలస్యంగా వేస్తున్నారని, ముందుగా వేయాలని సూచించారు.ముఖ్యంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరిని తొందరగా విత్తడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని, తెగుళు మరియు చీడ పీడలప్రభావం తగ్గించవచ్చని అలాగే ముందుగా వరి కోయవచ్చని వివరించారు. అలాగే, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు వాడాలని అలాగే రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్న సూచనలు చేశారు.రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ,చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలను కూడా చేయాలని, సమగ్ర వ్యవసాయ విధానం ను అనుసరించాల్సిన అవసరాన్ని జిల్లా కలెక్టర్ వివరించారు.రైతుల ఆదాయాన్ని పెంచడమే కాక, వ్యవసాయాన్ని స్థిరీకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో 1.8 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించబడినదని విషయాన్ని వారు మరోసారి గుర్తు చేశార ఏడిఏ అదేవిధంగా, చిన్న తరహా వ్యవసాయ యంత్రాల వాడకం ద్వారా పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచుకోవచ్చని వివరించారు. రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం లో మరియు వికాసిత్ కృషి



సంకల్ప అభియాన్ లోని శాస్త్రవేత్తల సలహాలను క్రమం తప్పకుండా పాటించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చని రైతులకు సూచించారు. వికాషిత్ కృషి సంకల్ప్ జిల్లా నోడల్ ఆఫీసర్ డా. రాజన్న ప్రోగ్రాం కోఆర్డినేటర్, కేవికే మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, కార్యాచరణ అంశాలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమం ద్వారా రైతులలో శాస్త్రీయ అవగాహన పెంపొందించి, మెరుగైన వ్యవసాయ పద్ధతులు అమలు చేయడం లక్ష్యమని చెప్పారు. అలాగే డా. తమ్మీ రాజు గారు పశు పోషణ, టీకాలు మరియు పరి శుభ్రమైన పాల ఉత్పత్తి గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ ఖరీఫ్ సీజన్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, పచ్చి రొట్ట పంటలను సాగు చేయడం నేలలో భూసారం పెరుగుతుందని మరియు అధిక దిగుబడి రకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖజాయింట్ డైరెక్టర్, డా. బాలకృష్ణ , మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద ఎవరైనా లోన్ తీసుకొని పశువుల పెంపకం చేపట్టాలి అని తెలిపారు.దామోదర్ రెడ్డి , ADA, నర్సంపేట, శాస్త్రవేత్తలు డా. రాజు మరియు శతీష్ చంద్ర , స్థానిక మండల రెవిన్యూ అధికారి ఫణికుమార్ , మండల వ్యవసాయ అధికారి గోపాల్



రెడ్డి తో పాటు రైతులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

**భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలించిన కలెక్టర్**

అనంతరం చెన్నారావుపేట మండలం అమినాబాద్ లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించి రైతులు అందించిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు.రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధి కారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని ఆన్నారు.రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫణి కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

**నర్సంపేట, జూన్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆద్వర్యంలో కార్యక్రమ కో కన్వీనర్ మాల్యాల సాంబమూర్తి అధ్యక్షతన పట్టణ స్థాయి పదాధికారులతో 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం నర్సంపేట పట్టణ కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్, నర్సంపేట పట్టణ ప్రోగ్రాం ఇంచార్జ్ బోద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి హాజరైనారు. అనంతరం నియోజకవర్గ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు.11 ఏళ్ల మోదీ పాలనతో సాధించిన విజయాలు, ఘనతలపై ఈ నెల 4 నుంచి 25 వరకు చేపట్టబోయే కార్యక్రమాలు, కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 ఏళ్ల మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే అన్నారు. దేశంలో గత 60 ఏళ్లుగా జరగని ఎన్నో అభివృద్ధి పనులు ఈ 11 ఏళ్లలో చేసి చూపిన ఘన ప్రధాని మోదీదే అని అన్నారు. సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని ఒక 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాఖ్ రద్దు, వక్ఫువరణ చట్టం, అయోధ్య రామ మందిర నిర్మాణం, ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని సాహసోపేత నిర్ణయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ 11 ఏళ్ల మోదీ పాలనలో భారత్ ప్రపంచదేశాలలో అగ్రగామిగా పురోభివృద్ధి సాధిస్తోంది అని అది చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఈ దేశంలో ప్రధాని మోదీని మించిన బలమైన నాయకత్వం లేనే లేదన్నారు. కులగనన విషయంలో కాంగ్రెస్ మా క్రెడిట్అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ దేశానికి బలమైన నాయకుడు మోదీ తప్ప మరెవ్వరు లేరన్నారు పెహల్గం దాడిని ప్రపంచమే మెచ్చుకుంటుంటే.. కాంగ్రెస్ విమర్శించడం సిగ్గుచేటన్నారు. ట్రంప్ చెప్తే యుద్ధం ఆపేసారంట అనడం సరికాదు అని పాకిస్తాన్ పై మన యుద్ధం చేయనేలేదు, కేవలం ఉగ్రవాద స్థావారాలపై దాడి చేసామంతే, 370 ఆర్టికల్ రద్దు తర్వాత కాశ్మీర్లో అలాంటి పరిస్థితులు లేవు, కాశ్మీర్లో పర్యాటక అభివృద్ధి రెట్టింపు అయ్యింది, భారత్ దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొన్ని దేశాలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడు అని ఎద్దేవా చేశారు. దేశంలో యువత ఉద్యోగాలు చేసే వారుగా కాకుండా.. ఉద్యోగాలు ఇచ్చే వారీగా తయారు చేస్తున్నారు మోడీ అని పేర్కొన్నారు. ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకుంది రాహుల్ గాంధీ కుటుంబం.. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ట పెరుగుతుంటే.. మోడీనీ నాయకునిగా కీర్తిస్తుంటే గర్వకారణం కాదా అనేది ఖర్గే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ లాంటి దాడులతో పాకిస్తాన్ కు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా చెశారా అని ప్రతాప్ రెడ్డి గారు ప్రశ్నించారు. ఇక కాంగ్రెస్ని నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత,కందికొండ శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, వరంగటీ రాజకుమార్, కార్యదర్శులు చేను నరేష్, మాసు శివ, కందికొండ ప్రభాకర్, తప్పెట్ల సతీష్ పోనుగోటి రవీంద్ర చారి, ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్‌లో టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని త్వరగా నిర్మించాలి..

**● చైర్మన్ బిఆర్ నాయుడును కోరిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్...**

**కరీంనగర్ టౌన్, జూన్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో కరీంనగర్ లో నిర్మించ తలపెట్టిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని త్వరగా నిర్మించాలని సదరు దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడును కోరారు. శుక్రవారం బీఆర్ నాయుడును హైదరాబాదులో కలిసిన వినోద్ కుమార్ కరీంనగర్ లో నిర్మించ తలపెట్టిన దేవస్థానం గురించి వివరించారు. 31 మే 2023 నెలలో ఆలయ నిర్మాణానికి అప్పటి టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి తోపాటు నేను మరియు మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ తదితరులు టీటీడీ వేద పండితుల మధ్య వైభవంగా భూమి పూజ నిర్వహించామని, అయితే ఆ తర్వాత ఆలయ పనులు ముందుకు సాగలేదని, బీఆర్ నాయుడుకు వివరించారు. టీటీడీ ఆధ్వర్యంలో కరీంనగర్లో అద్భుతమైన ఆలయాన్ని నిర్మిస్తామని అప్పటి అధికారులు హామీ ఇచ్చారని, అందుకు అవసరమైన స్థలాన్ని కూడా కేటాయించామని, ఇక్కడ శ్రీవారి ఆలయాన్ని నిర్మించినట్లయితే అనేక జిల్లాల భక్తులకు కొంగుబంగారంగా మారే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన టిటిడి చైర్మన్ త్వరలో ఆలయ నిర్మాణం పనులు చేపడుతామని వినోద్ కుమార్ కు హామీ ఇచ్చారు.



## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు ..

**చిట్యాల, జూన్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం దూతపల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్జీదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్, రిజిష్టర్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భూపాలపల్లి, చిట్యాల తహసీల్దార్లు శ్రీనివాసులు, ఇమాం పాషా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో జరిగిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు తెలియజేస్తూ చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు..

**కరీంనగర్ జిల్లా జూన్ 06(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రకటించిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు, తెలుపుతూ బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో  కలెక్టర్ పమేల సత్పతిని కలిసి వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా కలిసిన గ్రామపంచాయతీలను కలుపుకొని ఏర్పడిన నగరంలోని డివిజన్ల పునర్విభజన లోపభుయిష్టంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మీకు విన్నపిస్తూ... మున్సిపల్ రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరులో లోపాలను వివరించారు. సంబంధిత ప్లానింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించకుండా విభజనను భౌగోళిక నైసర్గిక స్వరూపంలో కాకుండా ఇంటి నెంబర్ల వారీగా కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారన్నారు. స్థానిక ప్రజల జీవన విధానాలపై ఎలాంటి అవగాహన లేకుండా ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా విభజించడం కరీంనగర్



అస్తిత్వాన్ని విచ్ఛిన్నం చేసేదిగా ఉందన్నారు. ఇలా విభజించడం వలన మానవ సంబంధాల మధ్య విభేదాలు ఏర్పడడంతో పాటు మౌలిక సదుపాయాల నిర్వహణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, విద్యుద్దీపాల ఏర్పాటు, అభివృద్ధి పనుల తారతమ్యాలు తలెత్తి ప్రజలకు తరచూ ఇబ్బందులు ఉంటాయని విన్నవించారు. నగర పాలక సంస్థ ప్రకటించిన 66 డివిజన్లలో తెలిపిన ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్ల సంఖ్య పూర్తిగా అసంబద్ధంగా ఉంది. ఆసలైన ఓటర్ల సంఖ్య సుమారు 3,35,592 గా లెక్కలు చూపారన్నారు. డివిజన్ వైజ్ గా చూపించిన ఓటర్ లిస్టులో చాలా తేడాలు ఉన్నాయి, ప్రతి డివిజన్ లో ఐదువేల ఓటర్లు ఉండే విధంగా చూపించారు, కానీ కొన్ని డివిజన్ లో 2000 మరియు 3000 మాత్రమే ఉన్నాయి మరికొన్ని డివిజన్లో 7000 మరియు 8000 ఉన్నాయి ఇవి ఏవి కూడా పట్టించుకోకుండా మున్సిపల్ రెవెన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు వారి ఇష్టానుసారంగా డిలిమిటేషన్ ప్రక్రియ చేసినారు, ఇట్టి డీలిమిటేషన్ పై వెంటనే విచారణ జరిపించి తప్పుడు సమాచారంతో కరీంనగర్ నగరంలో ఉన్న ప్రజలను మరియు నాయకులను ఆందోళనకు గురిచేసిన అధికారులపై చర్య తీసుకోవాలి అని విన్నవించడం జరిగింది.సంబంధిత డివిజన్ల విభజన ప్రక్రియ చేపట్టడానికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 పీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ ఉండడం సరికాదు. అయినా చాలా డివిజన్లో 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ వచ్చేలా అధికారులు ప్రక్రియ నిర్వహించారు. ఇది నియమావళికి పూర్తిగా విరుద్ధమని కలెక్టర్ కు విన్నవించారు.ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం రద్దుకు ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలు

**● కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి ● ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి ● మెదక్ జిల్లాలో దళితులపై పెరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు ● పట్టించుకోని పోలీసులు ● KVPS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు ● గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణిని వెంటనే తొలగించాలి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని రాజ్యాంగ రక్షణకు అందరూ ఐక్యం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని,ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, మెదక్ జిల్లాలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదని కులవివక్షత, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని  కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు హెచ్చరించారు.ఈ రోజు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం మెదక్ జిల్లా విస్తృత సమావేశం కేవల్ కిషన్ భవన్ జిల్లా అధ్యక్షులు ఏ తుకారాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. రాజ్యాంగన్ని రద్దు చేసి మణుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి రిజర్వేషన్స్ రద్దు చేయాలని చూస్తుందని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రయివేట్ రంగం లో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం పేదలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి పథకాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని అన్నారుకాంగ్రెస్ పార్టీ అధికారలోకి వచ్చి 18 నెలలు అవుతున్న చేవెళ్ల డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాలను రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు.ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్ల ఈరోజు అట్టడుగు బడుగు బలహీన వర్గాలు చదువులు, ఆటలు, ఉద్యోగాల్లో రాణిస్తుంటే అది చూసి ఓర్వలేక ఒక ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణి ప్రవర్తన యావత్ దళిత సమాజాన్ని అవమానపరిచే విధంగా ఉందన్నారు.గురు కులాలకు వచ్చే పిల్లలు ఏమైనా రాజభవనం నుండి వస్తున్నారా? ఏమైనా సింహాసనం నుండి వస్తున్నారా ? వారు వచ్చేది పూరి గుడిసెల నుంచే కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకొని చదువుకోవాలని అవమానించడం తగదన్నారు. ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే సెక్రెటరీ  గురుకులాలకు అవసరం లేదని వెంటనే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఆమె దళితుల పట్ల దళిత విద్యార్థి



విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ఎలాంటి పనులు చేపిస్తాదో కూడా ఆమె ఉద్దేశం అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా మంత్రివర్గంలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, నేతలు వివేక్ వెంకటస్వామి లాంటి వారు చొరవ తీసుకుని ఆమెను సస్పెండ్ చేయించి గురుకులాలను కాపాడి దళిత విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు.ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని వింత ప్రవర్తన యావత్ దళిత విద్యార్థుల భవిష్యత్ కు నష్టం జరుగుతుందన్నారు. ఆమెని వెంటనే గురుకుల నుంచి తొలగించి దళిత బడుగు బలహీన వర్గలకు నాయ్యం చేయాలని  ప్రభుత్వాన్ని కోరారు.ఎందుకంటే ఇలాంటి అధికారుల వల్ల విద్యార్థిని విద్యార్థులు చదవలేక, అటు అవమానాలు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇలాంటి అధికారులను వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేసి గురుకులాలకు న్యాయం చేయాలని,అలుగు వర్షిణికి డ్రైవర్, ఇంట్లో వంట వాళ్ళు ఎందుకు? ఆమె పనులు ఆమె చేసుకుంటే చాలా బాగుంటదన్నారు. తను ఒక ఆఫీసర్ గా ఉండి కూడా అన్ని అనుభవిస్తూ రాజభాగాలు అనుభవిస్తూ దళితుల పట్ల వివక్ష పూరితంగా మాట్లాడటం సబబు కాదన్నారు. ఇలాంటి అధికారి గురుకులాలకు సెక్రటరీగా ఉండరాదని, ఆమెను వెంటనే సస్పెండ్ చేసి ప్రభుత్వం తెలంగాణ గురుకులాలు కాపాడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉద్యమాల్ని ఉధృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య మాట్లాడుతూ మెదక్ జిల్లాలో దళితులపై దాడులు జరుగుతున్న పోలీసులు ఎందుకు స్పందించడం లేదన్నారు. జిల్లాలో పోలీసులు, అధికార యంత్రాంగం బాధితుల పక్షాన ఉండకుండా, నిందితుల పక్షాన ఉంటున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిరుగార్చేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిపార్సులను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. జిల్లాలో పౌర హక్కుల దినం ఎందుకు జరపడం లేదని అన్నారు. జిల్లా కేంద్రములో అంబేద్కర్ విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రం రోడ్ వెడల్పులో తొలగించిన అధికారులు, విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని అన్నారు. విగ్రహం ఏర్పాటు లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టులని డిమాండ్  చేశారు.ఈసమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె మల్లేష్,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఏ తుకారాం, నాయకులు నిరంజన్ దాసు, డి మల్లేశం, కె మల్లేశం,శ్రీనివాస్, నర్సిములు, గీతా, యశోద, దుర్గ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన

**● చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి**



**ములుగు జిల్లా, జూన్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండలం కేంద్రంలో గల  చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మరియు ఏఈ ఇస్సాక్ హుస్సేన్ మరియు కార్యదర్శి గంప రమేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన శీలం విజయ మరియు కన్నెం మేఘన ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్ జిల్లా



మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్ మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్ మాజీ ఎంపీటీసీ బోనగని సారయ్య గౌడ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పడిదల సాంబయ్య యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి బీసీ సెల్ జిల్లా నాయకులు చిక్కుల వెంకటేష్ బిజ్జ సురేష్ మరియు మహిళా నాయకులు మణెమ్మ విజయ షబానా సంధ్య రమాదేవి మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ

**● కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు**



**చిట్యాల, జూన్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం బిజెపి చిట్యాల అధ్యక్షులు  బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు బిజెపి సీనియర్ నాయకులు సుద్దాల వెంకట రాజ వీరు పాలకుర్తి ప్రశాంత్. గార్లు విచ్చేసి ఆయన మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సారాధ్యంలో 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ దేశం కోసం ధర్మం కోసం దేశ అభివృద్ధి కోసం ఎల్లవేళల శ్రమిస్తూ ఈరోజు దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టినటువంటి మొదటి ప్రధానమంత్రి మన నరేంద్ర మోడీ గారిని ఆయన తీసుకువచ్చిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అధిక స్థానాల్లో గెలుపొందే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం  శ్రీకాంత్ రావుల రాకేష్ బీజేపీ సీనియర్ నాయకులు చెక్క నరసయ్య ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య మండల ఉపాధ్యక్షులు సుధా గాని శ్రీనివాస్ నల్ల శ్రీనివాస్ రెడ్డి చింతల రాజేందర్ మండల కార్యదర్శి చెన్నవేని సంపత్ బిజెపి సీనియర్ నాయకులు మాచర్ల రఘు, కంచ కుమారస్వామి బూత్ అధ్యక్షులు వల్లల ప్రవీణ్ తీగల వంశీ  బుర్రి తిరుపతి జైపాల్ చందు వివేక్ తోట్ల మహేష్ గొప్పగాని రాజు మాదారపు రాజు శ్యామల వెంకటేశ్వర్లు శ్రీహరి పాల్గొన్నారు.